# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
(UGC - AUTONOMOUS)

## Report on
## A One Day Workshop on "Massive Open Online Courses – MOOCs"
### for Principals and Faculty of Degree Colleges
### Organized by Dept. of Management Studies & Computer Applications - MITS
### 20 May 2016









*Submitted by:* **Dr. U. Raghavendra Prasad, Asst. Professor, Dept.of Management Studies**

Dr. G. Hampamma, Vice Principal (Administration), Dr. B. Rama Kumar, Vice Principal (Academics), Dr. D. Pradeep Kumar, Head, Department of Management Studies and Dr. Ganala Santhoshi, Head, Department of Computer Applications, Principals & Faculty of nearby degree colleges participated in the programme.

Dr. B. Rama Kumar imparted on introduction and implementation of MOOCs at MITS.

Dr. R. Vara Prasad, Asst. Professor, Department of Management Studies, shared on evolution of MOOCs.

Seventy one participants from different degree colleges of nearby vicinity participated in the workshop out of which thirty participants successfully completed their interested MOOCs program and received certification.

**Paper Clips:**



**మిట్స్‌లో మూక్స్‌పై అవగాహన సదస్సు**

**కురబలకోట:** మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మేనేజ్‌మెంట్ విభాగం, కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో మూక్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ హంపమ్మ, వైస్ ప్రిన్సిపల్, అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ రామకుమార్, వైస్‌ప్రిన్సిపల్ అకడమిక్స్ డాక్టర్ ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

Sat, 21 May 2016
epaper.prajasakti.com/c/10437169



**MITS conducts one-day workshop on MOOCs**

Tirupati: A one-day workshop on MOOCs (Massive Open Online Courses) was conducted at Madanapalle Institute of Technology and Science (MITS) in Madanapalle of Chittoor district on Friday for principals and lecturers of degree colleges. Around 100 members attended the programme. Speaking on the occasion, B. Rama Kumar, Vice Principal-Academics said that MOOCs was the order of the day and faculty and students should update themselves with the global learning and methodologies. G. Hampamma, Vice Principal, Administration explained the alignment of MOOCs and its implementation in MITS. She reiterated that MOOCs is made mandatory to all the students and it is no wonder that 1000 students doing MOOCs in one institution at a time would be a record in the entire state and even in the country.

INDIAN EXPRESS Sat, 21 May 2
epaper.newinc

## మిట్స్‌లో మూక్స్‌పై అవగాహన సదస్సు



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు

మదనపల్లె మే 20 (కెఎన్ఎన్ ప్రతినిధి) డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మిట్స్ కళాశాలలో మేనేజ్‌మెంట్, మిట్స్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ నాదెళ్ళ విజయ భాస్కర్ చౌదరి ఆద్వ ర్యంలో కంప్యూటర్ అప్లికేషన్స్ మూక్స్ (మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్)పై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హంపమ్మ, వైస్ ప్రిన్సిపల్ అకడమిక్ డాక్టర్ డి. ప్రదీప్ కుమార్, వేనేజ్‌మెంట్ విభాగాధిపతి కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాధిపతి డాక్టర్ జి. సంతోషి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంకు కడప, చిత్తూరు మరియు అనంతపురం జిల్లాలలోని వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన సుమారు వంద మంది అద్యాపకులు పాల్గొన్నారు. మేనేజ్‌మెంట్ విభాగపు అధిపతి డాక్టర్ డి. ప్రదీప్ కుమార్ ప్రారంభోపన్యాసం చేస్తూ మూక్స్ ఆవశ్యకతను మరియు ఉపయోగాలను గురించి తెలిపారు. అనంతరం డాక్టర్ రామకుమార్, మరియు డాక్టర్ వరప్రసాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సంయుక్తంగా పవర్ ప్రెజెంటేషన్ ద్వారా కోర్సు ఆవశ్వయతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అద్యాపకులకు ఎంబిఎ, ఎంసిఎ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు డాక్టర్ పి. నాగరాజు, డాక్టర్ మధుసూదర్ రెడ్డిలు మూక్స్ కోర్సులపై ఆన్‌లైన్ శిక్షణ ఇచ్చి అందరిచేత ఆన్‌లైన్ పరిక్షలు వ్రాయించి ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. పాల్గొన్న వివిధ కళాశాలల అద్యాపకులు మాట్లాడుతూ ఈ సద స్సు తమకు ఎంతో ఉఫయోగ పడిందని తమ తోటి అద్యాపకును కూడా ప్రోత్సహి స్తామని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన విభాగా ధిపతి డాక్టర్ ప్రదీప్ కుమార్, కంప్యూటర్ అప్లికేషన్ విభాగాధిపతి డాక్టర్ జి. సంతోషిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించ డానికి సహకరిస్తున్న మిట్స్ కళాశాల కరస్పాం డెంట్ డాక్టర్ నాదెళ్ళ విజయ భాస్కర్ చౌద రికి తాము ఋణప డి ఉంటామని ఆయనకు తాము అభినం దనలు తెలుపుతున్నామని అన్నారు. డాక్టర్ రాఘవేంద్ర, డాక్ట ర్ నవీన్, డాక్టర్ జైకామేష్, మిట్స్ పిఆర్ఓ మారుతీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Sat, 21 May 2016
epaper.prabhanews.com/c/10437260



జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న డాక్టర్ హంపమ్మ

## విశ్వవ్యాప్త విద్యకు మూక్స్ ప్రతీక

**కురబలకోట, న్యూస్‌టుడే:** అనునిత్యం అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యలోనూ పెను మార్పులు చోటు చేసుకుంటున్నట్లు మిట్స్ వైస్ ప్రిన్సిపల్(అడ్మినిస్ట్రేషన్) డాక్టర్ హంపమ్మ అభిప్రాయపడ్డారు స్థానిక మిట్స్‌లో శుక్రవారం జరిగిన రాయలసీమ జిల్లాల్లోని డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు 'మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్' (మూక్స్)పై అవగాహన సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభించారు ఆమె మాట్లాడుతూ మూక్స్ అనేది ఆన్‌లైన్ ద్వారా పొందే ధ్రువీకరణ పత్రం కోర్సని చెప్పారు ఏ విద్యా సంస్థలోనైనా చదువుకుంటూనే ఆన్‌లైన్‌లో మూక్స్ కోర్సు చేయవచ్చన్నారు ఆన్‌లైన్‌లో పేరు, చదవాల్సిన కోర్సు పాఠ్యాంశాలను నమోదు చేసుకున్న తర్వాత అందుకు సంబంధించిన పాఠ్యాంశాలు అందులోనే వస్తాయన్నారు ఆన్‌లైన్‌లోనే నేర్చుకుని పరీక్ష రాయాలని ఉత్తీర్ణులైన వారికి ధ్రువపత్రాలు అందజేస్తారని అన్నారు మూక్స్ కోర్సువల్ల ఏఏ అధ్యాపకుడు, ఏఏ విశ్వ విద్యాలయం బోధన ఏ విధంగా ఉంటుందో తెలుస్తుందన్నారు విశ్వవ్యాప్త విద్యకు మూక్స్‌ను ప్రతీకగా పేర్కొన్నారు ఉద్యోగాల్లో మూక్స్ ధ్రువీకరణ పత్రం ప్రాధాన్యం ఉంటుందని, రానున్న రోజుల్లో ఈ కోర్సు అత్యంత ఆదరణ పొందుతుందన్నారు మన దేశంలో డిజిటల్ ఇండియాలో భాగంగా మూక్స్‌కు ప్రాముఖ్యత ఇస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టిన 'స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల' లోనూ దీనిపై శిక్షణ ఇస్తున్నట్లు స్పష్టం చేశారు మారుతున్న కాలానికి అనుగుణంగా కింది స్థాయి నుంచినే విద్యార్థులను తర్ఫీదు చేయాల్సిన అవసరం ఉందన్నారు కార్యక్రమంలో డాక్టర్ రామ్‌కుమార్, డాక్టర్ ప్రదీప్‌కుమార్, డాక్టర్ సంతోషి తదితరులు పాల్గొన్నారు

## సర్టిఫికెట్ కోర్సులతో ఉపాధి అవకాశాలు



సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ రామ్‌కుమార్

**కురబలకోట:** సర్టిఫికెట్ కోర్సులతో విద్యార్థులు అధికంగా ఉపాధి అవకాశాలు పొందవచ్చని ప్రొఫెసర్ రామ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు మిట్స్ కళాశాలలో శుక్రవారం మూక్స్(మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్)పై డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మాసివ్ కోర్సులను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్ కోర్సులు చేసేలా అధ్యాపకులు ప్రోత్సహించాల్సి ఉందని ఆయన సూచించారు.

Sat, 21 May 2016
epaper.andhrajyothy.com/c/10437078